# జానకీ కళ్యాణం

ఇహజీవనం సాగేదిలాగే బతకలేక బడిపంతులయిన పరమానందానికి ఇదే చిక్కు వీడని చిక్కు ఉదయం ఆరుగంటలకే కాలకృత్యాలన్నీ తీర్చుకొని, నిష్ఠగా పట్టెవర్ధనాలు తీరుస్తాడు అంతవరకే ఖర్చు లేనిది తర్వాత శూన్యంలోకిదూకే వాయువేగంతో సమస్యల బాణాలు ఆయన బుర్రలో దూరి, సమాధానాలకోసం వెదికివెదికి దొరకగపోగా, మొహంమీద ఒక్కొక్క వ్యథను నాటి తిరిగి పోతాయి ఇంటికి అరమైలు దూరంలో ఉన్న బడికి కాళ్ళీడ్చుకుంటూ దేహాన్ని చేరవేస్తున్న అతనిమనస్సులోని యీఅనంత కోటి మథనాలని చూపరులెవరూ ఊహించలేరు వృత్తిమాత్రము తలమానికమయిన ఆచార్యపదవి ఇల్లుమాత్రము అయ్యవార్లంగారి వట్టిల్లు. కుచేల సమస్యలతో అడుగడుగునా కొసులకటాక్షం కావలసిన యిహంలో దరిద్రుడూ నిర్ధనుడూ అయిన పరమానందానికి చోటేది సమస్యలని తీర్చకపోగా యీ షణ్ముతయాది సమస్యలని మాత్రం సంఘం అంట గట్టింది

ఈ బతుకు భారాన్ని తేలిక చేసికోవడానికి పరమానందానికి ఉన్న చిన్ని ఊహల్లో ఏకాంతసేవ ఒకటి ఆ ఊరికి క్రోశెడు దూరంలో చిన్న కొండఉంది ఆ కొండమీద జారుడు బండఉంది. అక్కడ కూర్చుని లోకంలోని నాస్తికత్వాన్ని, కలుషత్వాన్ని చూసి కాబోలు మొహం కంద గడ్డచేసికొని నిక్కిమిస్తూన్న సూర్యుణ్ణి సహజంగా మేరువులయినా తనఔన్నత్యంవల్లా . అణువువల్లా బొమ్మల్లా కనపడుతున్న వృక్షాలనీ జంతువులనీ చూస్తూ ప్రొద్దు పోయేదాకా ఉండిపోయేవాడు ఏదో గాలి విసురు పక్షుల సవ్వడి అతని మేల్కొలుపగా . నెమ్మదిగా కొండదిగి ఒక్కొక్క అనుభూతినే నెమరువేసుకుంటూ యిల్లుచేరేవాడు అది యిల్లుకాదు తాతల నాటిస్థలం మాత్రం వెక్కిరించినటునిలబడగా, అందులో వేసిన ఒక మట్టికొంప. దాని మీద వామనమాత్రంగా నిలబడ్డ తాటాకు కప్పు. వీధి అరుగుమీద బుడ్డి దీపం ముందు కూర్చుని గుణింతాలు వల్లెవేస్తూంటాడు తన కొడుకు.

పరమానందం యింట్లోకి వెళ్లి స్నానం చేసి వచ్చేసరికి, బొట్టుపెట్టి నీళ్లగ్లాసూ పీటా సిద్ధంగా ఉంచుతుంది పెద్ద కూతురు జానకి. తర్వాత భోజనం ఏదో అయిందనిపించి, దొడ్లో వాలు కుర్చీలో పడుకొని, తల వెనుక ఆన్చి సప్తర్షి మండలంలోకి అలా చూస్తూ ఉండిపోతాడు ఆ మండలంలో ఎన్నో పురాణ గాథలు స్ఫురించేవి సహజంగా పండితవంశమూ యింకా ఏదో వైదికమంటూ వెలగబెడుతున్న శిష్టాచారమూ, అతని భక్తి ప్రపత్తులకు దోహదమవగా . గగనంలోని ఆ తేజోరాశులని చూస్తూ మైమరచి పోయేవాడు.

'ఇలా ఎంతకాలమండీ' అన్న అర్ధాంగి వాక్యం తనని తిరిగీ యిహంలోకి లాక్కురాగా 'ఏమిటే' అంటాడు పరమానందం. విషయం తనకు తెలిసినా, అడగటం అల

## విభావరి

వాటయిన పరమానందానికందులో విచిత్రం తోచకపోయినా, అందులోని నిర్లక్ష్యమో, నిర్లిప్తతో ఆ అర్ధాంగి హృదయాన్ని క్రుంగదీసేది

'తెలిసి కూడా తెలియనట్టు నటిస్తారు . జానకి పెళ్లి సంగతి'

'అవును పెళ్లి చెయ్యాలి కాని ఎలాగ'

'అలాగని కూర్చుంటే ఎలాగ యింకెవరు చూస్తారు'

'యిదిగో చూడు. మా పిల్లని మీ కిస్తామంటూ వెళ్లడం వారు కట్నాలతో ప్రారంభించడం. మొదటే గుడ్లు తేలేసి వెనక్కి రావడం నీకు తెలియనిది కాదు గదా. భగవంతుడు రత్నాలలాంటి పిల్లలని యిచ్చాడు గాని డబ్బిచ్చాడా ధనంతో తప్ప మనుష్యుల విలువలు తూచలేని యీ సమాజంలో అదిలేని వాళ్ళం మనము ఏం చెయ్యగలం. లేని వాళ్లకి ఉన్నవాళ్ళ మీదమోజు ఉన్నవాళ్లకి ఉన్నవాళ్లమీదే మోజు యిక మిగిలిందల్లా ఆడపిల్లలనికన్న [illegible]లేనివాళ్ళు. వీళ్లు ఎలా చేస్తారు పెళ్లి "

క్లాసులో పాఠంలా చెప్[illegible]తున్న ఆ వాదానికి ఆమె చెప్పే సమాధానం మాత్రం ఏముంటుంది. దుఃఖాశ్రువులు రాల్చడం తప్ప .

* * *

సాయంకాలము బడి వదలివేసిన సూచనగా గంట దీర్ఘంగా కొట్టడంతోటే . అంతవరకూ పాఠాలుచెప్పుకుంటూపోతున్న పంతుళ్ల నోళ్లకి బ్రేకుపడింది. పిల్లలందరూ కేరింతలు కొడుతూ లేగదూడల్లా బడి ఆవరణలోకి చేరారు. చాలమంది యిళ్ళకి వెళ్ళిపోతున్నారు. మేష్టర్లందరూ, పిచ్చాపాటీ చెప్పుకుంటూ మేనేజరు గదిలోకి చేరారు. పరమానందంమాత్రం ఏవో మీనమేషాలు లెక్కవేస్తూ కుర్చీలోంచి లేవలేదు మేష్టర్లందరికీ ఆనాడు జీతాలుపంచుతాడు మేనేజర్ అందరూ ఆయనకోసం చకోరాల్లా నిరీక్షిస్తున్నారు. తనకోసమూ వారికోసం వారే ఉంటారన్నట్టుగా, గంటన్నరాలస్యంగా, నోట్లో కారాకిల్లీని ఊరిస్తూ, సిల్కుమడతలు నలగకుండా మత్తేభంలా నడిచివస్తున్న మేనేజరుని, అర్థంలేని నవ్వులతో, పగదాగిన నమస్కారాలతో ఆహ్వానించారు. ఆయన రాగానే డబ్బుసంచీ బల్లమీద పారేసి రిజిస్టరు ముందువేసికొని వరుసవారీగా పేర్లు పిలుస్తున్నారు వచ్చినవాళ్లు యిచ్చినంత పుచ్చుకుని, పెట్టమన్నచోట సంతకంచేసి వెళ్లిపోతారు. అదే అక్కడి రివాజు .

'అయ్యా! పరమానందంగారూ! . అధికారులు కాగితాలమీద చూపిన జీతాలు, కోతలతో రివాజులతో సగానికిసగం తరిగిపోగా, మిగిలిన కణికముక్కల్ని జేబులో వేసుకుని యింటిదారిపట్టాడు పరమానందం

జీవితం అన్నిదిశలా అంధకారంలాఉంది. ఒక్క ఆశాకిరణమయినా తన దరిచేరకుండా తనచుట్టూ ఎవరో బలమైన కష్టాధిక్యాలు జేబులో ఉన్న యీ కష్ట జీతంతో యిన్నాళ్లుగా లాగుతూన్న సంసారాన్ని దిద్దటం ఎలా. ఎప్పుడు చూసినా రెండో

# ★ జానకి కళ్యాణం ★

మూడు నెలల జీతాలు బాకీపడుతూనే ఉంటాయికదా.. నిత్యజీవితంలో మాత్రం కానుకాల్చండే క్షణం గడవదు. ఎవరిలో కొరత పెట్టింది.

మోసాలు మెలివేసే అప్పులవాళ్లతోనా...

కట్నాలడిగే పెళ్ళిపెద్దలతోనా...

కనపడని భగవంతునితోనా ఎన్నాళ్ళు ఈ అంతులేని వృథా వ్యధలతో నిర్వీర్యమయిన జీవితం గడపటం చేసిన పాపాలు భూమించి శిక్షించటం తగునుగానీ.. నిష్కారణంగా తనకీగతేమిటి.

మతి చలించిపోతుందేమో అన్నభ్రమలో తిన్నగా 'ఏకాంత సేవ'కి వెళ్ళాడు పరమానందం. ఇంటికి వెళ్ళడానికి భయంగా ఉంది. బతుకే .. భారంగా... భయంగా ఉంది. ఇందులో తాను చేస్తున్న దుష్కార్యాలేమిటి.

తాతలనాటినుంచీ వస్తున్న సంస్కృతాభ్యాసమా పెద్దపరీక్షలకి వెళ్ళలేక ట్రయినింగ్ అయి మేష్టరీ చేయడమా...

భార్యా...

పిల్లలా...

ఎల్లాగయినా సంసారాన్ని సాగించడమా...

ఇవేనా తన నేరాలు...

ఏ హిమాలయాలలోకయినా పారిపోతే...

ఇన్నాళ్ళుగా తననే నమ్ముకొని, తన కష్టాలలో బాధపడి. సుఖాలలో నవ్వి, తనకి తానుగా నిలచిన అర్ధాంగి...

తండ్రిఅని తననే నమ్ముకొని . నాన్న అంటూ ఎన్నో ఆశలతో అనురాగాలలో తనచుట్టూ తిరిగే పిల్లలూ...ఒక అయ్యచేత పెట్టవలసిన జానకి పెళ్లిందరూ ఏమాతాడుకి వికటాట్టహాసంచేస్తున్న యీ సమాజంలో, అప్పులవాళ్ళ భయంతో.. ఒదిగి ఒదిగిపోయి ముడుచుకొని పోతున్న భార్యా పిల్లలు ఊహాపథంలో మెదిలారు .

'వీల్లేదు నేను పారిపోను. పారిపోకూడదు' అని అంటూ అప్రయత్నంగా లేచి నిలబడటంలో కొంచెం తూలి.. జారి .. బండకింద పడ్డాడు తలకు కొద్దిగా దెబ్బ



'అనాసిన్'

నాలుగు మందులు గలది వైద్యుని ఔషధయోగ్యమువంటిది

1. క్వినైన్ సల్ఫేట్ 2. ఫినాసిటిన్
3. కఫిన్ 4. అసిటిల్ సాలిసిలిక్ ఏసిడ్

అనాసిన్ —గొప్ప బాధానివారిణి—శాస్త్రీయంగా కూర్చబడిన నాలుగుమందులను కలిగియున్నది, అవి పరముం ముఖ్యస్థానములందు సంయుక్త చర్యను జరిపి, తలనొప్పులు, జలుబులు, జ్వరము, దంతబాధ, కండ నొప్పులనుండి త్వరిగా, సురక్షితమైన శ్రమవిముక్తిని గలిగించును బాధానివారణకు 'అనాసిన్' కంటె అతివేగముగా పనిచేయునట్టిది మరేదిలేదు సేవించుటకు 'అనాసిన్' కంటె అతి సురక్షితమైనట్టిది మరేదీ లేదు జ్ఞాపకముంచుకొనుడు ! అనాసిన్ వైద్యుని ఔషధయోగము వంటిది. అది గుండెలకు హానిగాని కడుపు ఉబ్బరముగాని కలిగించదు 'అనాసిన్' అసలైన బాధానివారణి ఎందుకనగా ప్రతిపాదమ్ము 'అనాసిన్' ను కొనగలరు ఒక ప్యాకెట్ ధర 12 నయా పైసలు మాత్రమే.

నాలుగు మందుల సూత్రమైన 'అనాసిన్' వాడుడు




జాఫ్రీ మేనర్స్ అండ్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్.

ఒక ప్యాకెట్ ధర 12 నయా పైసలు మాత్రమే

తగిలింది. ఆదుకోవడంలో చేయిగీచుకొని రక్తం చిమ్మింది. పరమానందం మెల్లిగాలేచి ఊరివైపు నడుస్తున్నాడు.

* * *

ఇంటికి రాగానే మొట్టమొదట వినబడిన 'జై సీతారామ్' అన్న నినాదం వీధి అరుగుమీద ఒక బైరాగి కూర్చునివున్నాడు. వింత తేజస్సుతో వెలిగిపోతున్న ఆ బైరాగికి నమస్కరించాడు పరమానందం...

'ఈ పూటకి నీ అతిథులం' అంటూ చిన్నగా నవ్వాడు బైరాగి. ఆ నవ్వులో ఏదో అర్థం.. ఏదో ఆప్యాయత. ఏదో పిలుపు గోచరించింది.

"తప్పక స్వామీ" అంటూ లోపలికివెళ్లి ఒక చిన్నచాప తెచ్చి అరుగుమీద పరిచాడు పరమానందం.

బైరాగి నేరుగా నూతివద్దకివెళ్ళి స్నానం చేశాడు. జానకి అందిచ్చిన తువ్వాలుతో తుడుచుకుంటూ 'మల్లెపూవులాంటి మొగుడు వస్తాడమ్మా' అని దీవించాడు. తీరుబడిగా సంధ్యావందనం ముగించి... భోజనం చేశాడు. ఇంటిలో అందరిభోజనాలయిన తర్వాత. గోడకి ఎక్కడో మూలని వ్రేలాడుతున్న సీతారాముల పటం తెచ్చి, జేర వేశాడు. దానిముందు ఒకదీపం ఉంచి పిల్లలని రమ్మన్నాడు. ఇక మొదలయింది ఒక అపూర్వ గానస్రవంతి.. అందులో కీర్తనలు అష్టపదులూ, తరంగాలూ...

ఏమాత్రమూ ఎబ్బెట్టులేకుండా పిల్లలందరూ తన్మయులయిఅందుకుంటున్నారు. భార్యకూడా తాళం వేస్తూ మైమరచింది. ఏమి ఆ గానసంపద.. భగవంతుడే యీ గానలహరిలో కరగిపోయి తనకి బాసటగా వచ్చేస్తున్నాడా...

ఏమీ ఆ బైరాగిమూర్తి...

ఏమి ఆమాధుర్యం...

ఏమి ఆ మైమరపు...

మనస్సు ఏ గాంధర్వ లోకంలోనో విహరిస్తున్నట్టుంది.

అదిగో.. తామందరు తుంబురులు నారదులవలె ఉన్నారు.

తమ అందరి చేతులలో దివ్యవీణలు ఉన్నాయి.. తాము గొంతెత్తి గానం చేస్తున్నారు.

అదుగో సీతారాములు...

ఇదుగో చిన్నికృష్ణుడు...

లక్ష్మీనాథుడు, శేషశాయియై.. కమలగర్భుడై శంఖచక్ర ఖడ్గ గదాధరుడై.. అదో అభయముద్ర వహిస్తున్నాడు... ఆహా... ఏమి ఆ వైభవము... ఏమి ఆ కన్నుల వైకుంఠము... బైరాగి మూర్తి ఏదో అంటున్నాడు.. ఒక్కసారి కళ్లు నులుముకొని చూశాడు. నిజంగానే బైరాగి తనవద్ద కూర్చొని.. భుజంమీదచేయి వేసి ఏదో చెప్తున్నాడు. 'నాయనా... నీ పరిస్థితి అంతా నీ భార్య చెప్పింది... యీ మనుష్యులని నమ్మి జీవించడంలో కంటే ఆభగవంతుని నమ్మి సేవించడంలో సుఖం ఉంది. ఇన్నాళ్లు వీళ్లను కొల్చిన నీకు సుఖం లభించనందుకు వాళ్లేం చెయ్యకలిగావ్? అలాగే భగవానుని పట్టుదలగా ఆరాధించు ..ఫలితం లేకపోతే నాకెయ్యి... రోజూ భాగవత పారాయణం కావించు... జానకిచేత సీతాకళ్యాణ ఘట్టం నిత్యమూ చదివించు. శుభం కల్గుతుంది...జై సీతారామ్'...

పరమానందం తెలివి తెచ్చుకొని చూసేసరికి బైరాగి నిజంగానే వెళ్ళిపోయాడు. పిల్లలు ఎక్కడివాళ్లక్కడే నిద్రపోతున్నారు...సీతారాముల పటం ముందు దీపం మాత్రం అఖండంలా వెల్గుతోంది.

* * *

మరునాటినుంచీ పరమానందం దినచర్యే మారిపోయింది...నాలుగంటలకే లేచి... సీతారామ స్మరణచేస్తూ...స్నానంచేసి... భాగవతం పీఠంమీద అమర్చి చదవడం. మొదలెడితే ఇక దానికి అంతు ఉండేది కాదు. భార్య అంతకుముందే లేచి ఆ స్థలమూ గదీ శుభ్రంచేసి...పుస్తకమూ పీటా అమరుస్తుంది. పిల్లలందరూ స్నానాలుచేసి తండ్రి సమీపంలో కూరుచుంటారు. యిదివరలో పరమానందం యింత కూలంకషంగా భాగవతం చదువలేదు...ఇప్పుడు చదువుతున్న ప్రతి శ్లోకంలోనూ వ్యాసమహర్షి హృదయం అవగతమయినట్టుండేది. చదివిన



# జానకీ కళ్యాణం

శ్లోకమే పదేపదే చదువుతూ తనలో తాను లీనమయిపోయేవాడు.

ఈ నిర్దిష్ట కార్యక్రమం.. కొంత కాలానికి ఆ చుట్టుప్రక్కలవారిని ఆకర్షించింది... కొందరు వృద్ధులు యితని వేళకివచ్చి... ఆనందంగా వింటూండేవారు. అక్కడక్కడ వారు అడిగేవాటిని హృదయంగమంగా... అర్థాలు చెప్పేవాడు.. ఆ పాండిత్యం... ఏకాగ్రత జనాన్ని ఆకర్షించాయి రాను రాను ఉదయ సమయంలో ఆ యిల్లు స్త్రీలూ. .పురుషులూ . పిల్లలతో కిట కిటలాడిపోయేది.

పరమానందం వస్తుంటే ఇప్పుడు కొందరు తప్పుకుంటారు.. కొందరు నమస్కరిస్తారు. కొందరు లేచి నిలబడతారు...భాగవత గానంలో తనకు లభిస్తున్న యీ హృదయానందంలో పరమానందానికి యిదేమి తెలిసేది కాదు. ఆ వచ్చేజనం.. గురువుగారికి దక్షిణలంటూ.. తమలపాకులు. ఫలాలూ.... దక్షిణాలూ...బట్టలూ ..తేవడం మొదలెట్టారు. కొందరు యింటికి తీసికొని వెళ్ళి రామాయణం చదివించి సత్కరించేవారు... బడిలోఉన్నంతసేపూ పరమానందానికిముళ్ళమీద ఉన్నట్టుంది. ఇంటికి రాగానే తిరిగీ కావ్యపఠనం యిలాకొంతకాలం గడిచింది.

* * *

శిష్య సంచారంలో ఆ ఊరువచ్చిన ఆచార్యులుగారికి పరమానందానికి ఉన్న పేరు ఆనోటా ఆనోటా తెలిసింది. తమశిష్యులతో ఆమాటే అన్నారు. తమ సెలవయితే వారిని రప్పిస్తామన్నారు శిష్యులు. కాని ఈయన అందుకు ఒప్పుకోలేదు. మరునాటి ఉదయం ఆయనే స్వయంగా వెళ్ళేసరికి అపర వాల్మీకిలా రామాయణగానం చేస్తున్న పరమానందాన్ని చూసి ఎంతో ఆనందించారు. అన్నిటికంటె ఆయనని ఎక్కువగా ఆకర్షించింది మధుర కంఠంతో సీతాకళ్యాణఘట్టం పారాయణచేస్తున్న జానకి. ఆయనమనస్సులో ఎన్నో ఊహలు మెరిశాయి. ఉభయులు పరిచయమయిన అనంతరం.. జానకిని తమ కోడలుగా చేసుకోవాలన్న అభిప్రాయం సూచించారు...ఇదివరలో ఆయనఖ్యాతి విన్న పరమానందం తనకొక పెన్నిధి దొరికినట్టుగా భావించాడు.

ఆరాత్రి పరమానందానికి నిద్రలేదు. జానకి వివాహ ప్రసంగం తనని ఎన్నో అంతస్థులక్రింద ఉన్న యిహంలోకి పడేసినట్టయింది. అవును.. యీ వివాహం ఎలా జరిపించడం. ఇన్నాళ్లు తనొక దివ్యావేశంలో ఉన్నాడు. ఇల్లుఎలా ఉన్నదో కూడా చూచుకోలేదు నిద్రరాక పచార్లు చేస్తున్న పరమానందానికి ఎవరోవస్తున్న సవ్వడి వినపడింది.

'బాబయ్యగారూ'.........

ఋణదాత శెట్టి మొహంచూసి నిర్విణ్ణుడయినాడు. ఇహంలోని ఉచ్చులు తిరిగీ తన మెడచుట్టూ బిగుసుకొని పోతున్నాయా?

'మీరా...శెట్టిగారూ' .. నూతిలోంచి వచ్చినట్టుగా ఉంది పరమానందం కంఠం.

'అవును బాబయ్యగారు. మీరూ మా గురువుగారూ వియ్యమందు కుంటారని తెలిసింది. మీరు మరోమాట అనకుండా నిశ్చయం చేసుకోండి...యీ పెళ్ళి మా చేతులమీదుగా చేస్తాము. దండంబాబూ... వస్తా అని వెళ్ళిపోయాడు శెట్టి. జైలులో ఉన్న రామదాసుకి రామదర్శనం యిలాగే అయిందా యీ శెట్టి ఎవరు ...యితన్ని చూపి ముఖంచాటు చేసుకొని తిరిగేవాడికి ఈ మార్పు ఏమిటి. తొలిజాము కోడికూత వింటూ మగతగా నిద్రపోయాడు పరమానందం.

* * *

ఆ ఏడు సీతారాముల కళ్యాణం కోవెలలో దివ్యంగా జరిగింది. ఇక్కడ జానకి విశ్వనాథముల వివాహం వైభవంగా జరిగింది.

తన జీవితంలో మేరు పర్వతాల్లా పాతుకుపోయాయనుకున్న సమస్యలు తుఫానులో విధూదిపింజలులా ఎలా కొట్టుకొనిపోయాయో అని దిగ్భ్రమచెందని క్షణం లేదు పరమానందానికి.

ఆనాటికి.. యీ నాటికి...ఆయింట్లో నిత్యమూ రామాయణగానం వినిపిస్తూనే ఉంటుంది. సీతాకళ్యాణ ఘట్టం జరుగుతూనే ఉంటుంది. ★



# కాకి ముక్క

## కొంపెల్ల మాణిక్యాంబ

"ఏం సుబ్బులూ, ఇంకా ముస్తాబవ లేదేం? పేరంటానికి ఇంకా ఎప్పుడొస్తావ్?"

"మా అమ్మ వెళ్ళొద్దంటోంది. ఇంట్లో పనుందిట."

"ఇంట్లో పనా? అంత అర్జెంటు పనేమొచ్చింది, వచ్చాక చేసుకోగూడదూ? పేరంటాని కెళ్ళడంకోసం స్కూలు మానుకుని ఇంటికొచ్చేంకదా ఇదేవిఁటిప్పుడూ? పిన్నిగారెక్కడున్నారు?"

"వంటింట్లో కాఫీ పెడుతోంది. రా, అడుగుదాం."

ఇద్దరూ వంటింట్లో కెళ్ళారు. సుబ్బులే ముందుగా అడిగింది.

"చూడవే అమ్మా, కమలకూడా వచ్చింది పేరంటాని కెళ్ళద్దూ?"

"వెళ్ళడానికేం గాని, తీరా వెళ్ళిందాకా వుండి ఎవరేవా ఏదేనా అంటారు. నువ్వు వెర్రిమొహం వేసుకుని ఇంటికి వచ్చొస్తావు. వెళ్ళి నలుగురిలోనూ మాటలు పడే కంటే ఇంటిదగ్గిరే వుంటే నయంకదాని వద్దన్నాను. అంతకంటే మరేంలేదు"

"సుబ్బుల్ని ఎవరూ ఏమీ అనకుండా నే చూస్తానండి, పిన్నిగారూ! పంపించండి సరదాగా వెళ్ళొస్తాము. ఆ మాటకొస్తే క్రిందటిసారి 'నేను పేరంటాని కెళ్ళినపుడు 'పెళ్ళెప్పుడు చేసుకుంటా'వని అందరూ నన్ను అడగడవేఁ. అంతకాదు, ఇంకో అంత అడగనివ్వండి నేను పేరంటాని కెళ్ళడం మానను."

"నీ అంత గుండె దిటవు మా పిల్లకుంటే నేనేం సందేహించకుండా పంపేసేదాన్ని. కాని, సుబ్బులు ఒట్టి అభిమానవంతురాలు. ఎవరేనా పిసరంత ఏదేనా అంటేచాలు ఏడిచేస్తుంది. సరే వెళ్ళిరండి. అది ఏడుపు మొహం వేసుకూర్చుంటే నాకే పనీ తోచదు. ఏదో ఒకలాటవుతుంది. ఈ కాఫీ తాగి వెళ్ళండి. మళ్ళీ త్వరగా వచ్చెయ్యండి."

"మా పిన్నిగారు మంచివారు. తొరగా బట్టలు కట్టుకురావే సుబ్బులూ, ఆలస్యం చెయ్యకూడదు. ఇప్పటికే పొద్దుపోయింది. చూస్తూండండి పిన్నిగారూ, సుబ్బుల్ని తీసుకొచ్చి ఎలా మీ కప్పచెబుతానో."

"ఏమో చూద్దాం. నలుగురు పేరంటాళ్లూ దయ్యబట్టుకుంటే నువ్వేం చెయ్యకలవమ్మా"

సుబ్బులు ముస్తాబై వచ్చింది. ఇద్దరూ బయలుదేరి వెళ్ళేరు. వాళ్ళు వెళ్ళేసరికి చాలా మంది పేరంటాళ్లు వచ్చేరు. ఇంకా వస్తున్నారు. ఇంటావిడ రత్తమ్మగారు వచ్చిన వారిని కుశలప్రశ్నలు వేసి, కూర్చోబెడుతున్నారు. వారమ్మాయిలు పసుపులూ, గంధాలూ రాస్తున్నారు.

"సుబ్బులూ, మీ అమ్మగారు రాలేదేం?" ఇంటావిడ రత్తమ్మగారడిగేరు.

"మా అమ్మకి ఇంట్లో పనుందండీ. అంచేత రాలేదు."

"ఇల్లారావే సుబ్బులూ, ఇక్కడ కూర్చుందువుగానీ. మీ రవణక్కడుందే ఇప్పుడూ?" ఒక ఎరుగున్న పెద్దావిడడిగింది.

కాని కమలకి పెద్దాళ్ళతో దగ్గిర కూర్చోవడం ఇష్టంలేదు అందుకనే సుబ్బుల్ని ఇంకో పక్కకిలాగింది. దాంతో పిల్చిన పెద్దావిడకి కోపంవచ్చింది. కసిగా అంది.

"ఈ కాలప్పిల్లలు బొత్తిగానే బరితెగించిపోయేరు."

"మేమింకా బళ్లోనే వున్నావండీ అందుకోసం చాలామందికి మా మీద కోపం కూడాను," అని నవ్వింది కమల. సుబ్బుల్ని తీసుకుని ముందువసారాలోకి వెళ్ళింది. అక్కడా నిండుగానే వున్నారు పేరంటాళ్ళు. ఓ ఖాళీచోటు చూసుకుని కూర్చున్నారు కమలా, సుబ్బులూ. రత్తమ్మగారమ్మాయి పసుపురాస్తోంది.

సుబ్బులు ఎవరెవరు వచ్చేరోనని నాలుగు వేపులా కలయచూసింది. హృదయం గతుక్కుమంది! ఎదురుగుండా కూర్చున్న మేష్టారమ్మాయి, తనకేసి చూపించి పక్కమ్మాయితో ఏమిటో గుసగుసలాడుతోంది. అది సుబ్బులుకేం నచ్చలేదు. అమాటే కమలకి చెప్పింది. కమల సుబ్బులుకంటే పెద్దదీ, లోకజ్ఞానం బాగావున్నదీ. విషయం వెంటనే కనిపెట్టేసింది. ఈ ఆడవారి వాగ్ధరణి కమలకి బాగాతెలుసు. వాళ్ళు ఒకళ్ళమీద కన్నెకారంటే చాలు ఆ మనిషిని చిత్రవధచేసే మాటలు, వినేవారికి అర్థరహితంగానూ, అసలువారి హృదయానికి కత్తిపోటుల్లాగానూ, తగిలేట్టుమాట్లాడగలరు. కమల సుబ్బులు దృష్టిని ఇంకోపక్కకి తిప్పుదామనుకుంది. కాని ఇంతలోనే పక్కావిడ సుబ్బుల్ని పలకరించింది.

"ఏమేయ్ సుబ్బులూ, మీ అక్కెక్కడుంది?" అని.

"మాఅక్క అత్తారింటి దగ్గిరుందండీ."

"మీ పెద్దక్క కాదు. రవణక్క."

"అదీ అత్తారింటి దగ్గిరేవుందండీ.

"సుబ్బులూ, నా ఫ్రెండు ప్రభ నెరుగుదువే? ఇలారా, అలా ప్రభదగ్గిరకి పోదాం," అని కమల సుబ్బుల్ని తీసుకుని ప్రభదగ్గిర కెళ్ళింది. "ఐతే నువ్వూ సెలవు పెట్టేశావన్న మాట స్కూలికి." అంది ప్రభతో.

"ఊఁ స్కూలు రోజూ వుంటేదేగా. పేరంటం ఎపుడేనా వచ్చేదయ్యె" అని చెప్పి మెల్లిగా "ఒస్, నీపక్కనున్నమ్మాయి పేరు సుబ్బులుకదూ? వాళ్ళక్క ఎక్కడుందే అని ప్రభ కమల నడిగింది.

'నీశార్థంలో' అని మనస్సులో అనుకుని పైకి ఇలా అంది

"ఈ అమ్మాయి సుబ్బులే. మొన్న పొయిట్రీ రెసి[illegible] పోటీలలో ఫస్టు ప్రైజ్ కొట్టిం[illegible]." ఇంతలో మేష్టారి భార్య సుబ్బుల్ని వాళ్ళక్కెక్కడుందని అడుగుతోంది. సుబ్బులు నీరసంగా సమాధానం చెప్పింది.

కమలకి సుబ్బులుమీదెంతో జాలివేసింది. అందరూ సుబ్బులుమీద పట్టించారేవిఁటీవాళ? తన పెళ్ళివిషయం ఎవరికీ జ్ఞాపకం వున్నట్టేలేదు. సుబ్బులూ, తనూ ఎక్కడకెళ్ళినా అంతవరకూ వాళ్ళు మాట్లాడుకునే విషయం వదిలేసి, సుబ్బుల్ని వాళ్ళక్కెక్కడుం దనడగడం! ఛీ!

ఇంతలో రత్తమ్మగారు మనవరాల్ని సావిట్లోకి తీసుకొచ్చేరు. రేగిపళ్ళు దొరకలేదుట. సెనగలూ, పువ్వులూ, డబ్బులూ కలిపి పళ్ళెంలో పోసితెచ్చేరు. కుర్చీవేసి పిల్లని కూర్చోపెట్టేరు. పెద్దవాళ్ళంతా లేచి అక్కడికి వెళ్ళేరు. రత్తమ్మగారి పిల్ల అందరికీ అక్షింతలిచ్చింది.

అప్పుడే వచ్చింది కోమట్లకోడలు. "భోగిపళ్ళు పోసేశారాండీ? ఇంట్లోపని తెములుగికొచ్చేసరికి ఈ వేళాడిపోయింది. అవును గాని